02.11.2005

ఆర్‌బిఐ/2005-06/196

డిబిఓడి నెం. ఐబిడి. బిసి 663/23.67.001/2005.06

అన్ని షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకుల

ఛైర్మన్ మరియు సిఇఓలకు

(ఆర్ఆర్‌బిలను మినహాయించి)

ఆర్యా

**బంగారు ఆభరణాలు మరియు నగల మీద అడ్వాన్సులు**

పై విషయం గురించి మా సర్క్యులర్ (గస్తీ పత్రం) నెం. బిపి బిసి 138/21-01-023/94 తే. 22.11.1994 గమనించండి. దానితో పాటు ఇతరంగా విడుదలయిన గస్తీ పత్రాలను నిర్దేశంకోసం జతపరిచాం.

2. బంగారు ఆభరణాలు, నగలకు హాల్ మార్కింగ్ ఉండటంవల్ల వాడే బంగారం నాణ్యత, క్యారట్లు, స్వచ్ఛత, మెరుగుబాగుంటాయని మీకు తెలిసిన విషయమే. కాబట్టి బ్యాంకులు హాల్‌మార్క్ నగలను మరియు ఆభరణాలను జామీను ఉంచుకొని అడ్వాన్సులు మంజూరు చేయడం భద్రత కలిగిన మరియు తేలికైన అంశం. పరిశ్రమ, రుణదాతల, వినియోగదారుల దీర్ఘకాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని హాల్‌మార్క్ నగలకే ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంటుంది.

3. నగలు మరియు ఆభరణాలమీద అడ్వాన్సులు మంజూరు చేసేప్పుడు బ్యాంకులు హాల్‌మార్క్ నగల ప్రయోజనాలను గుర్తుంచుకోవాలి. దానికుండే మార్జిన్లను, వడ్డీరేట్లను నిర్ణయించాలి.

4. బంగారు నగలు మరియు ఆభరణాలకు మంజూరు చేసే అడ్వాన్సులకు వర్తించే ఇతర షరతులలో మార్పులు లేవు.

మీ విధేయుడు

**(పి. శరణ్)**

చీఫ్ జనరల్ మేనేజర్